జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :306 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 12 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

**పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**



# జిఎస్టీ వసూళ్లలో రోల్ మాడల్‌గా ఉండాలి

**అమరావతి:** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికివినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.




**హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు**

**హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్**

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

2లో..



## మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ

**గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ**

**టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి**

2లో..

## రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం



దయనీయంగా ఉన్నా అండగా నిలవని కూటమి

రు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహారం

జగన్నరామర్శలకు వెళితే తట్టుకోలేని పెద్దలు

మాజీమంత్రి, వైకాపానేత పేర్నినాని విమర్శలు

2లో..



# సోషల్ మీడియా పోస్టులపై కన్ను

**తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు**

**గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు**

**హోంమంత్రి అనిత హెచ్చరిక**

**అనకాపల్లి:** సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు-బడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు.



## భద్రాద్రి ఇవోపై దాడి

# దుర్మార్గం

**ఘటనపై బిజెపి స్పందించకపోవడం దారుణం: కెటిఆర్**

హైదరాబాద్: ఇవోపై దాడిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

**నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు**

**కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా**

ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు



2లో..

# మాదంతా టీమ్ వర్క్

అంతా కలిసి ముందుకు సాగుతున్నాం: భట్టి



న్యూఢిల్లీ: తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ- పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ-వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

# రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

అమరావతి: రాష్ట్రంలో రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిట్టుబాటు ఇవ్వడం లేదని వైసీపీనేత మాజీమంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అన్నారు. రైతుల వద్దకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వెళ్తే ఏడుస్తారు అని కూటమి ప్రభుత్వంను విమర్శించారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అని పేర్కొన్నారు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్ గారిని తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. శుక్రవారం అమరావతిలో మాజీమంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, కోకో.. తాజాగా మామిడి పంటలు పండుతున్న రైతుల కడగండ్లు ప్రభుత్వానికి కనిపించటం లేదు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అర్థం ఏంటి?. ముందు నుంచి ఒకరు.. వెనుక నుంచి మరొకరు కోస్తారని అర్థమా?. రైతుల గోడు పట్టించుకునే నాధుడు లేడు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్‌ను తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా?. హామీలు ఇచ్చిన మూడు పార్టీల్లో ఇద్దరు అవునంటారు.. మరొకరు తెలియదు అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల బాధలు పట్టించుకుంటు-న్నారా?. మిర్చి, పొగాకు రైతుల బాధలు చూడటానికి వెళ్తే సినిమా సెట్టింగుల యాత్రలు అంటారు. జగన్ వెళ్తుంటే విమర్శిస్తారు.. మీరు వెళ్ళి చూస్తుంటారు. మిర్చి యార్డు ఉన్న కేంద్ర మంత్రి రైతుల కోసం వెళ్లారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల కోసం వెళ్లారా?. మీరు పట్టించుకోరు, రైతులకు గిట్టు-బాటు- ఇవ్వరు.. జగన్ వెళ్తే ఏడుస్తారు' అని పేర్ని నాని మండిపడ్డారు. పొగాకు రైతుల కోసం జగన్ వెళ్తే ఒక 20 మంది పచ్చ మూకలను పంపిస్తారు. వాళ్లకు డబ్బులు ఇచ్చి పంపిస్తారు. మీ టీ-వీ డిబేట్లలో డబ్బులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారు. జగన్‌ను తిట్టకుండా ఒక్క డిబేట్ ఉంటు-ందా?. మీరు వచ్చినప్పటి నుంచి చేసిందేమీ లేదు కాబట్టి.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టు-కున్నారు. ఉదయం, సాయంత్రం మీ వ్యాపారం మొత్తం జగన్ మీదే కదా.



ఇవాళ మామిడి రైతుల గురించి ఇష్టం వచ్చినట్లు- మాట్లాడుతున్నారు. జగన్ పర్యటనకు హెలెక్రాప్టర్కు పర్మిషన్ ఇవ్వరు. తప్పుడు మాటలు.. విష ప్రచారం.. అసత్యాలు మాట్లాడుతున్నారు. జగన్ బంగారుపాళ్యం వెళ్తున్నారని కేబినెట్లో తీర్మానం చేస్తారు. వీళ్లకు అబద్దాల ప్రచారం తప్ప మరొకటి లేదు. 9వ తేదీ జగన్ వెళ్ళగానే 260 కోట్లు- విడుదల చేశామన్నారు.. జీవో వచ్చిందా. ఎవరి-కై-నా సమాచారం ఉందా?. ఒక్క మామిడి రైతుకన్నా న్యాయం చేశారా. రైతు కష్టం గురించి తెలియని వాళ్ళు.. విచిత్రమైన వ్యవసాయ శాఖ మంత్రి 80 శాతం కొనేసాము అంటారు. మరో మంత్రి 90 శాతం కొన్నారని అంటారు.. ఎవరిది నిజం' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు. జగన్ వెళ్తున్నారని.. వాడు, వీడు అంటున్నాడు. మిమ్మల్ని వాడు, వీడు అనలేమా. జగన్ ఎప్పుడు కూడా వాడు, వీడు అని శత్రువుల గురించి కూడా మాట్లాడరు. అమ్మఒడి అందరికీ వేశామని చెప్పారు.. లక్ష మందికి అయినా 13 వేలు పడ్డాయా. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం దగ్గరి నుంచి ఎలా వంచించాలో నేర్చుకోవాలి. 6.50 లక్షల టన్నుల పంట పండింది. 80 శాతం కొన్నామని వ్యవసాయ శాఖ మంత్రి.. 90 శాతం కొన్నామని సివిల్ స్లపై మంత్రి చెబుతారు. కలెక్టర్ మాత్రం 67 శాతం అని చెప్పారు. ఒక్క రైతు దగ్గరకు వెళ్లని వ్యవసాయ మంత్రి 80 శాతం కొనేసామని చెప్పారు.. సివిల్ స్లపై మంత్రి 90 శాతం అంటారు. మీ అబద్ధాలకు పోయే కాలం రాదా. ఫైనాన్స్ కాన్కరెన్స్ లేకుండా జీవో ఫైల్ జెనరేట్ చేశారు. ఏమీ చేయకుండా మమ అనేశారు' అని పేర్ని నాని విమర్శించారు.

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

**హైదరాబాద్:** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం




వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు'అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీలో వరుసగా రెండోరోజూ ప్రకంపనలు



న్యూఢిల్లీ:ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది.శుక్రవారం ఢిల్లీ ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (కఈఊ) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనానాలను భయభ్రాంతులకు గురి చేసింది.ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు- అధికారులు అంచనా వేశారు.

# మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ



తిరుమల: సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని టిటిడి ఇవో శ్యామలరావు అన్నారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై తితిదే ఈవో శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్, ఎన్ఆర్ఐ, గ్రూప్ సూపర్‌వైజర్ సేవల కార్యాచరణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఐఐఎం అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఈవో ఆదేశించారు. గ్రూప్ సూపర్‌వైజర్ల కోసం రూపొందించిన అప్లికేషన్‌ను ఐటీ- విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఆర్ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, ఎన్ఆర్ఐ సేవలను విస్తరించేందుకు ఏపీ ఎన్ఆర్‌టీ- సంస్థతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఈవో ఆదేశించారు. మరోవైపు తిరుమలలో భద్రతా ప్రణాళికలపైనా ఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్అండ్‌టీ- సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భద్రతా వ్యవస్థను మరింత ఆధునికీకరించడంపై ఎల్అండ్‌టీ- ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని వారికి ఈవో సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్.. రైల్ రోకో వాయిదా




రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# బిసి రిజర్వషన్లతో నీకేం సంబంధం

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం



వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.


# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

## భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా

## లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ

## ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

చెన్నై,జులై: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ



ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

ఉదయం


# గ్రామ పంచాయతీ స్థలాలు ప్రైవేటు సంస్థకు కట్టబెట్టనున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కార్బన్ హక్కుల పేరిట పంచాయతీ స్థలాలను ఐఓఆర్ఏ అనే సంస్థకు 30 ఏళ్ల పాటు రాసిచ్చే కుట్ర,
తెలంగాణలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన భూములను 30 ఏళ్ల పాటు ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించే కుట్ర చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.
ఈ నేపథ్యంలో హరిత సౌభాగ్య అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఐఓఆర్ఏ ఎకొలాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు అనుమతి ఇవ్వనున్న ప్రభుత్వం..
పంచాయతీల పరిధిలోని స్థలాల్లో హరిత వనాలు అభివృద్ధి చేసేందుకు 30 ఏళ్లు ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చే విధంగా అన్ని గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి పంపాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.
పాలకమండళ్లు అధికారంలో లేని సమయంలో, అధికారులతో ఈ కుట్రకు తెరలేపడం ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్న పంచాయతీ సభ్యులు.
30 ఏళ్ల పాటు ఒక ప్రైవేటు కంపెనీకి పంచాయతీ స్థలం కేటాయించడం దుర్మార్గమని, అలా చేస్తే పంచాయతీ భూములపై అధికారం కోల్పోతామని వాపోతున్న పంచాయతీ కార్యదర్శకులు.



ఒప్పంద పత్రాలు ప్రైవేటు కంపెనీ రూపొందించడం ఈ కుట్రలో ముఖ్యమైన అంశమని, ఒప్పంద పత్రాలు తమకు నచ్చిన విధంగా రూపొందించుకుంటారని ఆవేదనా వ్యక్తం చేస్తున్న పంచాయతీ సభ్యులు.
ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తమను ఎవరూ బలవంత పెట్టలేదని, స్వచ్ఛందంగానే సంతకం చేస్తున్నామని సంతకం చేసే విధంగా ఒప్పంద పత్రాలను రూపొందించిన ప్రైవేటు కంపెనీ..పంచాయతీ స్థలాలు ఎక్కడ ఉన్నాయి, ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి, వాటి సర్వే నంబర్లు ఏంటి, ఇలాంటి వివరాలన్నీ స్వచ్ఛందంగా తెలియజేశామని పంచాయతీ సభ్యులు సంతకం చేసే విధంగా ఒప్పంద పత్రాలు రూపొందించారని సమాచారం.
గ్రామ సభలో చర్చించేందుకు తగినంత సమయం ఇచ్చారని, ముందస్తు సమ్మతిని కూడా స్వచ్ఛందంగానే ఇస్తున్నామని గ్రామ సభలో పాల్గొన్న వారు సంతకం చేసే విధంగా పకడ్బందీగా ఒప్పంద పత్రాలు రూపొందించిన ప్రైవేటు కంపెనీ.
ఈ ప్రక్రియ పూర్తవుతే గ్రామ పంచాయతీ స్థలాలపై 30 ఏళ్ల పాటు అధికారం కోల్పోతామని ఆందోళన చెందుతున్న పంచాయతీ సభ్యులు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత?

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్





వింజపల్లి గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఇందిరమ్మ ఇళ్ల కోసం అని చెప్పుకుంటూ మూడు బొలెరో వాహనాలు ఇసుకను లోడ్ తో వింజపల్లి గ్రామం నుండి, చిన్నకోడూరు మరియు బెజ్జంకి మండలాలకు అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని సమాచారం రాగా, వెంటనే పోలీసులు వెళ్ళగా ఎదురుగా 3 బొలెరో లు వస్తున్నవి దాని యొక్క నంబర్ %ఱూ36ఔూ%4908, అక్కరవేణి జంపయ్య వింజపల్లి, %ఱ+36ఱ%0533. గర్రెపల్లి శ్రావణ్ వింజపల్లి, %ఱ+36ఱ%0241. గీకురు ప్రశాంత్, మరియు నారాయణపూర్ వాగు నుండి హుస్నాబాద్ మండలానికి అక్రమంగా ఇసుక రావణ చేస్తున్న ట్రాక్టర్ %ఱూ15ఖజ%1178. అప్పల సంపత్ ఇందుర్తి గ్రామం,
గల వాటిని పట్టుకుని తగిన చర్య తీసుకోవడం అయినది.
అక్రమంగా ఇసుక రవాణా జరిపిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ప్రముఖ వ్యాపారవేత్త ఫరీద్ సాబ్ గారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు.



పట్టణములో ప్రముఖ వ్యాపారవేత్త ఫరీద్ సాబ్ గారు అనారోగ్యంతో రాత్రి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు వారి స్వగృహంలో పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కష్టించి పనిచేసి వ్యాపారములో అంచలంచెలుగా ఎదిగిన ఫరీద్ సాబ్ మరణించడం విషాదం అని ఫరీద్ సాబ్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలియజేసి కుటుంబసభ్యులను పరామర్శించారు. గౌరవ నిరంజన్ రెడ్డి గారి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,ఉంగ్లం. తిరుమల్,సయ్యద్. జహంగీర్, జోహెబ్ హుస్సేన్,గులాం ఖాదర్ ఖాన్,సయ్యద్.జమీల్,స్టార్.రహీమ్ తదితరులు ఉన్నారు. నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

# సొమ్ము ఒకడిది సోకు ఒకరిది అన్న రీతిలో చంద్రబాబు ప్రవర్తన..

### రాష్ట్ర ముఖ్యమంత్రి తీరుపై తీవ్రస్థాయిలో మండిపాటు

### మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ .బి. అంజాద్ భాష ఆగ్రహం.

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్న రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవర్తన ఉందని ముఖ్యమంత్రి తీరుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ,మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష ఆగ్రహం వ్యక్తం చేశారు .శుక్రవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .పేరెంట్స్ మీటింగ్ లో సీఎం హోదాలో చంద్రబాబు మొత్తం అబద్ధాలు చెప్పాడున్నారు.
తల్లికి వందనం పథకం నారా లోకేష్ మైండ్ నుండి వచ్చిన పథకం అని చెప్పడం హాస్యాస్పదమన్నారు.అమ్మ ఒడి పథకం తెస్తామని 2014 ఎన్నికల ప్రచారం సమయంలోనే వైఎస్ జగన్ చెప్పారని ఆయన తెలిపారు.2019 లో అధికారంలోకి వచ్చాక అమ్మఒడి ద్వారా తల్లులకు డబ్బులు అప్పటి ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు.
ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ దేనన్నారు.
మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి చంద్రబాబునాయుడు మాత్రమేనన్నారు.
చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకం అయినా గుర్తు వస్తుందా.. అని డిప్యూటీ సీఎం పూర్తి చేశారు.వెన్నుపోటు రాజకీయాలు, మోసాలు,అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబేనని పేర్కొన్నారు.




వైఎస్ జగన్ అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో దర్జాగా చంద్రబాబు పేరెంట్స్ మీటింగ్ పెట్టారని ఎద్దేవా చేశారు.
ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను వైఎస్ జగన్ అభివృద్ధి చేశారన్నారు.
మన బడి నాడు నేడు పేరుతో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ జగన్కే దక్కుతుందన్నారు.
చంద్రబాబు ఏరోజు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారా...? ఆయన ప్రశ్నించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం,డిజిటల్ విద్యా రంగాన్ని ప్రారంభించింది జగన్ కాదా...! అని ఆయన తెలిపారువైఎస్ జగన్ తెచ్చిన పథకాలను ప్రజలు జీవిత కాలం మర్చిపోరని మాజీ డిప్యూటీ సీఎం తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, నగర మైనార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ మహమ్మద్ షఫీ,నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్, మైనార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రాయల్ బాబు,రైతు విభాగం నగర అధ్యక్షుడు అశోక్ రెడ్డి, మేధావులు నగర మేధావుల విభాగం అధ్యక్షుడు డాక్టర్ అస్గర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు జిలాన్, అజ్మతుల్లా, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, రహీం తదితరులు ఉన్నారు.

# టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు.!

తిరుమల, ఉదయం న్యూస్

ప్రభుత్వాలు పాలకులు మారినా వాళ్లను ఇంకా కొనసాగించడమేంటిటీటీడీలో వెయ్యి మంది అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తుంటే ఏం చేస్తున్నారు?మసీదు, చర్చిలల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా,తక్షణమే వాళ్లను తొలగించాలి
ధూపదీప నైవేద్యాలకు నోచుకుని ఆలయాలను, పురాతన దేవాలయాలను టీటీడీ ఆదుకోవాలికరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలి.
ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించాలికేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్.
కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్బండికి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, అమిత్ షా, సీఎంసహా పలువురు ప్రముఖులు.
తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికిపైగా అన్యమతస్తులకు ఏ విధంగా ఉద్యోగాలిచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని



ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన బండి సంజయ్ కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు. బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలిపారు. మరోవైపు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

## దువ్వూరు సొసైటీ ఛైర్మన్ గా రామ మోహన్ రెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతిని



దువ్వూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ గా పోలు రామ మోహన్ రెడ్డిని ప్రభుత్వం నియమించినది. దువ్వూరు మండలం,చింతకుంట గ్రామ పంచాయితీ పరిధిలోని సంగటి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పోలు రామమోహన్ రెడ్డి సొసైటీ ఛైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తనకు సొసైటీ ఛైర్మన్ గా నియమించినందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్గారికి, మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఇతర టిడిపినాయకులకు రామమోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి -

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఉద్యోగంలో ఎక్కడ పనిచేసిన బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ పేర్కొన్నాడు.బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, స్టాఫ్ నర్స్ జీవమ్మ అలాగే నలుగురు ఏఎన్ఎంలు నరసమ్మ,ప్రసన్న,శారద, విజయరాణి లను ఘనంగా సన్మానించడమైనది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో ఎక్కడ పనిచేసిన బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తూ,ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు.అందించిన సేవలను ఆన్లైన్ లో పొందు పరిచినపుడే మనం చేసిన పనిని అధికారులు గుర్తిస్తారన్నారు.బదిలీపై వెళ్లిన వారి స్థానాలలో తిరిగి నలుగురు ఏఎన్ఎంలు జాయిన్ కావడం జరిగింది డాక్టర్ డాక్టర్ సంపత్ కుమార్ తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు నెలకు 5 వంతున చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయవలెనని అలాగే గర్భవతులకు చిన్న పిల్లలకి సకాలంలో టీకాలు వేయవలనని ఆయన కోరారు. సిహెచ్ఓ సాంబశివారెడ్డి మాట్లాడుతూ కోవిడ్ లాంటి సమయంలో వైద్య సిబ్బంది ఎంతో సేవలందించారని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు పుష్పరాజు,రవణమ్మ,పీహెచ్సీ సిబ్బంది సిహెచ్ వోలు,హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొని జయప్రదం చేసినట్లు వారు తెలియజేశారు.

# ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

### వైసీపీ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం ముందు తీసుకెళ్తుంది

### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది



ఎమ్మిగనూరు పట్టణంలో రాజోలి డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ప్రాజెక్టును ఆ నాడు సీఎం చంద్రబాబు నాయడు 1986 కోట్లతో మంజూరు చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ పేరిట నాశనం చేసిందని, రాయలసీమ బిడ్డగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆర్డీఎస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ వద్ద పార్టీ నాయకులకు కలిసి సీఎం చంద్రబాబు గారు, మంత్రి లోకేష్ గారి చిత్రపటాలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆర్డీయస్, వేదవతి ప్రాజెక్టులను ముందుకు సాగించాలని అనుమతి ఇవ్వడంతో రాయలసీమ, ఎమ్మిగనూరు ప్రజల తరఫున ఆయనకు పాదాభివందనం తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగు తాగునీరు పుష్కలంగా అందుతాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారం గా రాయలసీమ బిడ్డగా క్యాబినెట్లో ఈ ప్రాజెక్టులో చేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి పాలన సంక్షేమం అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తూ పాలన కొనసాగుతుందని, రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నాంది పలకడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, ఎమ్మిగనూరు నందవరం, గోనెగండ్ల మండలాల కన్వీనర్లు ఖాసీం అలీ, కేటీ. వెంకటేష్, తిరుపతయ్య నాయుడు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బలిజల పై ఎన్డీయే కూటమి నేతల దాడులు సహించేది లేదు

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక రాయల సీమలో తమ బలిజల పై దాడులు చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా దెబ్బ కొడుతున్నారని రాయలసీమ బలిజ సంఘం నాయకులు సమ తం రాము అన్నారు స్థానిక కడప ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తాము ఎంతో కృషి చేశామన్నారు.అయితే తమ వర్గం పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తంచేశా రు.పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలిజల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బలిజ సంఘం నాయకులు శివ నాగరాజు,నగిరి శ్రీకాంత్, వీరభద్రుడు, క్రాంతి హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ జనాభా దినోత్సవం పై బి.మఠంలోర్యాలీ

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ మల్లేష్,డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారన మధ్య, ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం.తల్లి కావడానికి సరైన వయస్సు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే అను నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సంపత్ కుమార్ తో పాటు సిహెచ్ఓ సాంబశివరెడ్డి,హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్,సిహెచ్ ఓలు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,హెల్త్ అసిస్టెంట్లు,ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు, 11-07-2025 కలెక్టర్ గారి ఛాంబర్ లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు ఘన స్వాగతం పలికినమంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అమ్మవారికి బోనం సమర్పించి పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ దంపతులు
శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్
ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, దేవాదాయ శాఖ కమిషనర్, ఇతర అధికారులు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
జంట నగరాల్లో ఆషాఢ మాస బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.
గత నెల 26 న గోల్కొండ జగదాంబ తొలి బోనాలు ప్రారంభమై జూలై 1 వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరిగింది.
ఆదివారం 13 వ తేదీ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు జరుగుతాయి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లష్కర్ బోనం సమర్పిస్తారు.
ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ,పోలీస్, జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.
ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం అవసరం
ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేయడం జరిగింది
ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవి..
ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి
రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా.
గవర్నర్ సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు
అమ్మవారి చరిత్రను పూజారులను అడిగి తెలుసుకున్నారు.
13 న బోనాలు, 14 భవిష్యవాణి రంగం కార్యక్రమం ఉంటుంది
తెలంగాణ ప్రజల బాగు కోసం ఆషాఢ మాస బోనాలు వేడుకగా జరుపుకోవాలి.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అధికారులు.!

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




రాష్ట్రంలోని అన్ని ఈవిఎం గోదాం ల తనికిలో బాగంగా శుక్రవారం హైదరాబాద్ నుండి అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు ఈవిఎం నోడల్ ఆఫీసర్ హరిసింగ్, ఈవిఎం కన్సల్టెన్సీ ఆఫీసర్ ప్రసాద్ కలెక్టర్ పక్కన గల ఈవిఎం గోదాం ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి పరిశీలించారు.లాగ్ బుక్ నీ వెరిఫై చేసి అందులో సంతకం చేశారు. సెక్యూరిటీ మరియు సిసి కెమెరా మానిటరింగ్ రూమ్ పని తీరును పరిశీలించారు. ఈవిఎం గోదాం చుట్టు 24/7 గట్టి బందోబస్తు తో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. రెవెన్యూ అధికారులు తరచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

## జ్ఞానాన్ని ప్రసాదించే పుణ్యక్షేత్రాలే పాఠశాలలు

**ఉదయం న్యూస్:**




విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల బాధ్యతే కీలకమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అభిప్రాయపడ్డాడు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పండుగ వాతావరణం తలపించింది. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో జాతర వాతావరణాన్ని తలపించాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పిల్లలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు అతిథులతో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇలాంటి సమావేశాలు సాధారణంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉండేవి. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో నిధులకు ఏమాత్రం లెక్కచేయకుండా పండుగ వాతావరణంలా నిర్వహించడం గర్వకారణంగా ఉందని అన్నారు. అలాగే పాఠశాల కో ఆప్షన్ మెంబర్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల మధ్య అన్యోన్యత భావం ఏర్పడుతోంది. పిల్లల సమస్యలను వారి అలవాట్లపై తల్లిదండ్రులతో చర్చించే అవకాశం ఆత్మీయ సమావేశంలో ఉంటుందని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి అందరూ సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ఈరన్న నాయక్, పి. జ్యోతి (ఉపాధ్యాయురాలు ), బి (లక్ష్మీదేవి ), లాడెన్ ( టిడిపి మైనార్టీ నాయకుడు ), ఎస్. సలాం ( కమిటీ చైర్మన్ ), రామేశ్వరి ( వైస్ చైర్మన్ ), ఎస్. ఖాజా మొహిద్దీన్ ( కో ఆప్షన్ మెంబర్, 4 వార్డు ఇంచార్జ్ ), ఐసిడిఎస్ ( జి. అనురాధ ), ఆశ వర్కర్లు వడ్డే ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




శనిగరం గ్రామంలో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యతతో ఇళ్ళను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందించారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.
ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాటి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.
త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.
కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు.
శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మిక్స్ వెజిటబుల్ కర్రీ, సాంబార్, గుడ్డు కు బదులు సాంబార్ మరియు గుడ్డు మాత్రమే పెట్టడంతో మిక్స్ వెజిటబుల్ కర్రీ వండలేదని ఆగ్రహం వ్యక్తం చేసి తగు చర్య కోసం డీఈఓ కు వివరాలు పంపించాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ను ఆదేశించారు.
అనంతరం పదవ తరగతిని సందర్శించి విద్యార్థులకు మాట్లాడారు. తెలుగు భాష బోధన జరుగుతుండడంతో విద్యార్థులతో పద్యాలు చెప్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేకమంది గొప్ప కవులు అనేక పద్యాలు రాశారని వాటిని కంఠస్థం చేసుకుని వాటి భావాలను అవగాహన చేసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని అదేవిధంగా ఆయా కవుల గొప్పతనాన్ని, దేశభక్తిని గుర్తుతెరిగి వారి స్ఫూర్తితో దేశ సేవకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏడి ల్యాండ్ సర్వే వినయ్ కుమార్, కోహెడ తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో కిష్టయ్య, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయా,

**ప్రజలను అడిగి తెలుసుకున్న యువ నాయకుడు మల్లికార్జున రెడ్డి**

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు గౌ శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాలతో ఈరోజు బ్రహ్మంగారిమఠం మండలం,రేకులకుంట పంచాయతీలోని బూతు నెంబర్ 231డి.అగ్రహారం గ్రామంలో శుక్రవారం పర్యటించి ఇంటింటికి తిరిగుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను టిడిపి మండల యువ నాయకుడు కానాల మల్లికార్జునరెడ్డి వివరించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఏర్పాటుచేసిన పథకాలన్నీ మీకు అన్యాయాన్ని గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పథకాలు రానివారు ఎవరైనా ఉండి ఉంటే అటువంటివారు అర్హులై ఉండి ఉంటే మాత్రం తప్పకుండా వారికి ప్రభుత్వ పథకాలు అందేటట్లు మా ప్రియతమ నేత మన శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి వారికి అందేలాగా కృషి చేస్తానని మల్లికార్జున్రెడ్డి గ్రామంలోని పలువురు ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారం అయ్యేలాగా కృషి చేస్తానని యువ నాయకుడు వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బూతు ఇంచార్జ్ రామచంద్ర,ఇల్లూరిలక్ష్మీరెడ్డి,వీరమోహన్ రెడ్డి,డీలర్ దశరథ,పుటాల శివ యాదవ్,పెరుగు నాగేంద్ర,టిడిపి కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఒక్క ఉద్యోగం ఇవ్వని ఏడాది పాలన.?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**అమరావతి, ఉదయం న్యూస్**



వంద ఆశలతో యువతీ యువకులు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని గెలిపించారు. వయస్సు మించి పోతున్నా ఉపాధి లేక అల్లాడిపోతున్న నిరుద్యోగుల కసి ఎన్నికల ఫలితాల్లో కనిపించింది. గడిచిన ఏడాదిగా రోజూ పేపర్‌లో సీఎం బాబు చెప్పే ఉపాధి నిరుద్యోగి వరకు రావడం లేదు. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, స్కిల్ సెంటర్ వంటి హామీలు అమలుకు నోచుకోలేదు. నిరుద్యోగ యువత ఆశలన్నీ నీరుగారి పోతున్నాయన్న ఆందోళన మొదలైంది.

**ఏడాదిలో ఊడగొట్టిన ఉద్యోగాలు 3 లక్షలు**

ప్రతి ఎడాది జాబ్ క్యాలెండర్, 20 లక్షల ఉద్యోగాలు అని ప్రచారం చేసిన పార్టీలు అధికారం చేపట్టాయి. గత ప్రభుత్వం ఇచ్చిన ఎ.పి.పి.ఎస్.సి నోటిఫికేషన్‌లకు ఇప్పటికీ పరీక్షలు పూర్తిచేయలేదు. కానిస్టేబుల్ నియామకాలు పెండింగ్ లోనే కొనసాగుతున్నాయి. తొలి సంతకం పెట్టిన డిఎస్సీ పరీక్ష నిర్వహించడానికి ఏడాది దాటింది. గతం లోనివి పూర్తి చేయలేదు సరికదా ఈ కాలంలో దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు ఊడగొట్టింది. ఖనిజాభివృద్ధి సంస్థలో రెండు దఫాలుగా 185 పోస్టులు, సంచార పశు ఆరోగ్య శాఖలో 1,962 ఉద్యోగాలు, రైస్ వాహనాలు ఎం.డి.యు, వాహన డ్రైవర్లు 9,260 హెల్పర్లు 18,000, లిక్కర్ షాపు సూపర్‌వైజర్లు 3,500, సేల్స్‌మెన్ 12,363 మందిని అధికారం చేపట్టాక 2.50 లక్షల మంది వలంటీర్లను త్రిశంకుస్వర్గంలో పెట్టారు. పెండింగ్ వేతనాలు కూడా ఇవ్వలేదు. రేషనలైజేషన్ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో 25 వేల ఉద్యోగాలు కుదిస్తున్నారు. మొత్తంగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా పై ఉద్యోగాలన్నీ తొలగించింది. ఏడాది పాలనలో తొలగింపుల ప్రభుత్వంగా మారింది.

**పెట్టుబడుల ద్వారా వచ్చిన ఉద్యోగాలెన్ని?**

ఏడాది కాలంలో రాష్ట్రంలో 9 లక్షల కోట్ల పైన పెట్టుబడులు ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వం తన ఏడాది పాలన ప్రకటనలో పేర్కొంది. దీనిద్వారా మూడు లక్షల ఉద్యోగాలకు అవకాశాలు వచ్చినట్లు పేర్కొంది. వాస్తవంగా వచ్చినవి ఎన్ని? అవి ఎక్కడా అనేది పేర్కొనలేదు. పి4 సర్వే ద్వారా రాష్ట్రంలో 1.56 కోట్ల మంది ఉపాధి లేనివారని కూటమి ప్రభుత్వం తేల్చింది. 18-50 ఏళ్ళ మధ్య పని చేయడానికి సిద్ధంగా ఉన్నవారు 52.74 లక్షల మందని పేర్కొంది. రాష్ట్రంలో ఇంతమంది నిరుద్యోగ సైన్యం ఉంటే వీరందరికీ ఉపాధి కల్పించాలనే లక్ష్యం కన్నా పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకే ముఖ్యమంత్రి గారు ఎక్కువగా కష్టపడుతున్నారు. పెట్టుబడుల సాధన పేరుతో పేదల భూములు పందేరం పెట్టి దాదాపు 15 పాలసీలను విడుదల చేసింది. కోరినన్ని రాయితీలు ప్రకటించింది. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని నిర్ణయం కూటమి ప్రభుత్వం చేసింది. మోడీ తీసుకువచ్చిన లేబర్ కోడ్‌ల అమలు పేరుతో పనిగంటలను పదికి పెంచింది.

**తొలి సంతకం డిఎస్సీ అయినా పూర్తవుతుందా?**

ఏడాది తరువాత జరుగుతున్న డిఎస్సీ పరీక్షలు ఇంకా ముగియలేదు. ఈలోపే ఉపాధ్యాయ బదిలీలు పూర్తయిన తరువాత పోస్టింగు ప్లేస్ లేక ప్రభుత్వం వద్ద 1,200 మంది ఉపాధ్యాయులు మిగిలిపోయారు. ఉన్నవారికే పోస్టింగ్ లేకపోతే కొత్తగా రాబోతున్నవారి పరిస్థితి ఏమిటి? ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడమే. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 40 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు బదిలీలు చూస్తే ఉన్న పోస్టులే మిగిలిపోయాయి. అంటే ఈ పోస్టులన్నీ ఏమయ్యాయి? వైసిపి ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా పాఠశాలలను తగ్గించడం ద్వారా, రేషనలైజేషన్ ద్వారా పోస్టులను కుదించిన ఫలితమే ఇది. ఎన్నో ఆశలతో ఎనిమిదేళ్ళ తరువాత డిఎస్సీ పరీక్ష రాస్తున్న అభ్యర్థుల భవితవ్యం ఏమిటి? వాస్తవంగా విద్యా హక్కుచట్టం ప్రకారం తరగతికి ఒక టీచర్ చొప్పునైతే వేలాది పోస్టులు కావాలి. కానీ మోడీ ప్రభుత్వం ఆదేశాలతో నూతన విద్యా విధానం అమలు, రేషనలైజేషన్‌తో పోస్టులు కుదించిన కారణంగా మన రాష్ట్రంలో డిఎడ్, బిఇడి పూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.

**స్పెషల్ డిఎస్సీ హామీ గాలికే**

ఎన్నికల్లో గిరిజన ప్రాంత పర్యటన సందర్భంగా చంద్రబాబు నాయుడు గిరిజనులకు స్పెషల్ డిఎస్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారం 16,000 పోస్టులలో భాగంగానే స్పెషల్ డిఎస్సీ కూడా నోటిఫికేషన్ ఇవ్వాలి. కానీ ఆపని చేయలేదు. హామీ అమలు చేయాలి, జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలి" అని ఏజెన్సీ మొత్తం గిరిజన ప్రజానీకం, నిరుద్యోగులు తీవ్ర స్థాయిలో పోరాడుతున్నా పట్టించుకోలేదు. గిరిజన యువతను మోసం చేశారు. నిరుద్యోగ భృతి రూ.3,000 ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. స్కిల్ సెంటర్లు చర్చలకే పరిమితం. అడగందే అమ్మయినా పెట్టదంటారు అడిగినా ఇచ్చిన హామీలు, అమలు చేయకపోవడం బాబు నైజం.

**నిరుద్యోగులు ఏం చేయాలి?**

ఉపాధి కల్పించాలన్న స్పృహ టిడిపి కూటమి ప్రభుత్వానికి ఉంటే రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలెన్ని అన్న అంశంపై ఒక్కసారైనా రివ్యూ చేసేవారు. ఆ పని చేయలేదు. సచివాలయాల్లో 25 వేలు కుదించేవారు కాదు. దీనిని బట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన మీద ఈ ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. గత ప్రభుత్వం మోసం చేసిందని యువత ఈ ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని మరీ గెలిపించారు. ఏడాది చూశారు. నిరుద్యోగులకు ఉపశమనమేమీ కనిపించడంలేదు. చూస్తూనే మరో ఏడాది నిరుద్యోగ వయో పరిమితి పెరిగింది. ప్రిపరేషన్‌లకు అప్పులు పెరిగాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పొలిటికల్ రియల్ హీరో ఉమ్మడి కడప జిల్లా

**డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు తెలుగుదేశం పార్టీకి ఆయన గర్వకారణం**

**మంచూరు గురించి సీనియర్ జర్నలిస్ట్ కెపిఎం భాస్కర్ ప్రత్యేక కథనం**







బద్వేలు ఉదయం ప్రతినిధి

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి
ఇప్పుడు కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్
మానవత్వానికి మరో పేరు సూర్యనారాయణ రెడ్డి
అందరికీ కావలసిన నేత మంచూరి
కింగ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి

సాధారణ రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక సేవ రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్నటువంటి నేతలకు తప్పనిసరిగా పార్టీ అధినేతల గుర్తింపు ఉంటుందని తద్వారా సముచిత పదవులు దక్కుతాయని ఎన్నో సందర్భాలలో రాజకీయ రంగంలో నిరూపితమైంది బద్వేలు నియోజకవర్గం మండలంలోని వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి సామాజికంగా ఆర్థికంగా అంచెలంచలు ఎదుగుతూ కూటమి ప్రభుత్వ ఆశీర్వాదంతో ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నియోజవర్గ ఇంచార్జ్ విజయమ్మ సమన్వయకర్త రితేష్ రెడ్డి ల సహాయ సహకారాలతో జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకొని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు.రైల్వే క్లాస్ 1 కాంట్రాక్టర్ గా పలు రాష్ట్రాలలో పనులు చేస్తూ నియోజకవర్గానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించారు. సమకాలికంగా తన సొంతం మండలమైన అట్లూరు పరిసర గ్రామాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మంచూరు సూర్యనారాయణరెడ్డి బద్వేలు పట్టణంలో తనకున్న బంధువర్గం ద్వారా మంచి పట్టును నిలుపుకున్నారు వృత్తి రీత్యా కాంట్రాక్టర్ అయినప్పటికీ సామాజిక సేవలో స్థానిక నాయకులకు ఎవ్వరికీ తీసుకోకుండా తన సొంత డబ్బు వెచ్చించి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన సూర్యనారాయణరెడ్డి కి రాజకీయపరంగా సముచిత స్థానం దక్కాలని నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలు కోరుకున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. ప్రధానంగా కరోనా సమయంలో ఆయన అందించిన సేవలను స్థానికులు మరచిపోలేరు దివంగత మంత్రి బిజి వేముల వీరారెడ్డికి అనుచరుడిగా ఉంటూ వీరారెడ్డి కుమార్తె విజయమ్మకు ఆమె కుమారుడు రితేష్ రెడ్డికి సహచరుడిగా మారారు విద్య అభివృద్ధి కోసం పలు పాఠశాలలకు విరాళాలు అందివ్వడం బలహీన వర్గాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహాల సందర్భంగా ఆర్థిక సహకారాన్ని అందించడం స్థానికంగా అనారోగ్య పరిస్థితులు తలెత్తినప్పుడు వైద్య ఖర్చులకు ఆ వంతు సహకారాన్ని అందించి స్థానికుల మన్ననలను పొందారు. ఆర్థికంగా తాను ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత నియోజకవర్గాన్ని గుర్తుంచుకొని వారి కష్టాలలో ఉన్నానని సేవలు అందించిన సూర్యనారాయణరెడ్డి కి ప్రస్తుతం లభించిన పిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ పదవి ఆయన సేవలకు మంచి గుర్తింపు లభించినట్లు అయింది. సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుండి రాజకీయరంగంలో తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న జిల్లా నాయకులలో సూర్యనారాయణరెడ్డి కూడా ఒకరు ప్రజల ప్రతిపాదనతో స్థానిక పార్టీ పెద్దల ప్రోత్సాహంతో అధిష్టానం వద్ద గుర్తింపు పొంది జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకోవడం అభినందించదగ్గ విషయం అట్లూరు మండలానికే కాకుండా నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలతో సంబంధ బాంధవ్యాలు కలిగి రాజకీయంగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న
జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డిని సీనియర్ జర్నలిస్ట్ కెపిఎం భాస్కర్ సంప్రదించగా సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు జిల్లా సహకార ఛైర్మన్ గా పదవి లభించడం ప్రజా ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నియోజవర్గ ఇన్చార్జి విజయమ్మ సమన్వయకర్త రితీష్ రెడ్డిల సహకారంతోపాటు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.గత మూడు దశాబ్దాలుగా తనకు వారు అందించిన ప్రోత్సాహం మరువరానిదని తెలిపారు జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు లభించిన పదవిని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు





## పార్లమెంట్ హౌస్ లో పరిశ్రమల కమిటీ సమావేశానికి వెళ్తునా....

ఉదయం న్యూస్ వనపర్తి

ఈరోజు న్యూఢిల్లీ పార్లమెంట్ హౌస్ లో పరిశ్రమల కమిటీ సమావేశానికి వెళ్తునా..... కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు వయోనార్డ్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి ప్రియాంక గాంధీ తో తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి మరియు భారతదేశం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండి శ్రీనివాసులు శెట్టి తో సమావేశానికి ముందు వారితో పరిశ్రమల గురించి చర్చించిన డాక్టర్ మల్లురవి ఎంపి .

## ప్రజలలో వస్తున్న వ్యతిరేకత

ఉదయం న్యూస్ వనపర్తి



బి.ఆర్.ఎస్ శ్రేణుల పర్యటన
8,9వార్డులలో
నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు 8,9వార్డులలో పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్ ఆధ్వర్యములో పర్యటించి ప్రజల సమస్యలను బి.ఆర్.ఎస్ నాయకులు తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలం గడుపుతుందని నాయకులు అన్నారు.ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తుందని ప్రజలు వాపోయారు. ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను తెలుసుకొని స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడంలో కాంగ్రెస్ పార్టీ జాప్యం చేస్తుందని ఆరోపిస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,రైతు సమితి మాజీ అధ్యక్షులు దేవర్ల.నరసింహ మాజీ కౌన్సిలర్స్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి నాంది బిసి రిజర్వేషన్లు...



ఉదయం న్యూస్ వనపర్తి

ఎన్నో ఉద్యమాల తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినేషన్ తెలంగాణ జన సమితి పార్టీ స్వాగతిస్తూ... ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఖాదర్ పాష నివాసం లో మాట్లాడుతూ. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ ఆనాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడవుల దిశ మొదలైందని మేం భావిస్తున్నాం. గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుంది. ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి పార్టీ కోరుతుంది... య0ఎ ఖాదర్ పాష. జన సమితి జిల్లా అధ్యక్షులు..

## పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిలపై డ్రోన్ కెమెరాలతో శక్తి టీమ్ ల నిఘా...

మహిళల భద్రతకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న శక్తి టీములు...

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




కడప నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. శుక్రవారం ఉదయం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కడప జిల్లా పోలీసులు నిరంతరం విజిలెంట్‌గా వ్యవహరిస్తున్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీనివాసులు, ఎ.హెచ్.టి.యు ఎస్.ఐ శాంతమ్మ, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

## ట్రాఫిక్ నియంత్రణకు 16 నూతన ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన కడప జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్

ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు.

బద్వేలు ఉదయం ప్రతినిధి




ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ఒక బుల్లెట్ వాహనం, 15 - అపాచి ఆర్.టి.ఆర్ ద్విచక్ర వాహనాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు.జిల్లాలోని కడప ట్రాఫిక్ పియస్ కి 7 , ప్రొద్దుటూరు ట్రాఫిక్ పియస్ కి 4 , పులివెందుల ట్రాఫిక్ పి.ఎస్ కు 2, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు కు ఒకొక్కటి చొప్పున నూతన వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు ఈవాహనాలు ఎంతగానో ఉపయో గపడతా యన్నారు.ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, ఆర్.ఐ లు వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, కడప ట్రాఫిక్ సి.ఐ జావీద్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ దేవకిరణ్, కడప కమాండ్ కంట్రోల్ సి.ఐ వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ
ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..
జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.
భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలి
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ ఆవర్, లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

## మైదుకూరు నియోజకవర్గం పరిధిలో పిఎసిఎస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ల నియామకం

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గం పరిధిలో మైదుకూరు కాజీపేట చాపాడు బ్రహ్మంగారిమఠం మండలాలకు సంబంధించిన పిఏసిఎస్ సొసైటీ సహకార పరపతి సంఘం చైర్మన్ లను ప్రకటించారు .అందులో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీలోని
మైదుకూరు %ూాజూ% సొసైటీ చైర్మన్ గా పాశం మారుతి కుమార్ ఎంపిక చేశారు. అలాగే చాపాడు మండలంలోని అల్లాడుపల్లె పిఏసిఎస్ సొసైటీ సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎం నరసింహారెడ్డిని నియమించారు. కాజీపేట మండలం అగ్రహారం సహకార పరపతి సంఘం చైర్మన్గా జీయర్ హరినాథ్ రెడ్డిని ఎంపిక చేశారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎల్లటూరు సాంబశివారెడ్డి నియమించారు. అదేవిధంగా దువ్వూరు సహకార పరపతి సంఘం చైర్మన్ గా పి రామ మోహన్ రెడ్డిని నియామకం చేసినట్లు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కార్యాలయం విడుదల చేసింది. ఆయా మండలాలలోని సహకార పరపతి సంఘాల చైర్మన్గా ఎంపికైన వారు త్వరలోనే పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. సహకార పరపతి సంఘాల చైర్మన్లను నియమించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పట్ల నియోజకవర్గం లోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు .అలాగే సహకార పరపతి సంఘం చైర్మన్గా ఎన్నిక కాబడిన వై సాంబశివారెడ్డి, పి రామ్మోహన్ రెడ్డి, జి ఆర్ హరినాద్ రెడ్డి, ఎం నరసింహారెడ్డి ,పాశం మారుతి కుమార్ లు మాట్లాడుతూ మాకు ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు గారికి ,జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత గారికి ముఖ్యంగా మా ప్రియతమ నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంతర పంటలు సాగు చేయండి ప్రోత్సాహకాలు అందిస్తాం .

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతి ని ధి



మైదుకూరు మండలం నంద్యాలంపేట గ్రామ పరిధిలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను గౌరవ ఉద్యాన శాఖ డైరెక్టర్ వారు డాక్టర్ కే శ్రీనివాసులు గారు సందర్శించి రైతులతో ముఖాముఖి కార్యక్రమ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలలో అంతర పంటల వేసే రైతులకి ప్రభుత్వం ప్రోత్సాహకం ఇస్తుందని అంతర పంటలు సాగు చేసుకోవాలని తెలియపరిచారు మరియు మండలంలో సాగుచేసే వివిధ పంటల గురించి రైతులతో చర్చించారు.సాగు చేసే ప్రతి పంటను %జు%- పంట లో నమోదు చేయాలని ఉద్యాన సహాయకులకు సూచించారు.బిందు సేద్యంలో ఆటోమేషన్ గురించి రైతులతో చర్చించారు ఆటోమేషన్ను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతు బీరం వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి పి.రవిచంద్రబాబు గారు,జిల్లా సూక్ష్మ నీటిపారుదల పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి గారు, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ నుండి పి . ఎం కొండారెడ్డి గారు మైదుకూరు ఉద్యాన అధికారి సి రామకృష్ణ గారు మరియు ఉద్యాన సహాయకులు రైతులు పాల్గొన్నారు

## ఆరెస్సెస్ కూడా ఆరెస్సెస్ ను ఆపలేదు...

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఆర్ఎస్ఎస్ కూడా ఆర్ఎస్ఎస్ ను ఆపలేదు అని ఆర్ఎస్ఎస్ సంఘం పెద్దలు చెబుతున్నారు. ఈ మొత్తం మాయ అంతా ఆర్ఎస్ఎస్ ఎంచుకున్న గురువులో ఉంది...అంటారు పెద్దలు.
డాక్టర్ హెడ్గేవార్ గారిది "మాస్టర్" స్ట్రోక్...ఆయన చదువుకున్నది అనాటమీ డాక్టరీ అయినా అంతా సైకాలజీ వ్యవహారమే...అందరూ అంటారు.బయట సమాజానికి తెలీదుగానీ ఆయనను యుగద్రష్ట అంటూంటారు...అంటే రాబోయే ఒక యుగాన్ని దర్శించాడు ఆయన...మరి ఏ గురువుల ఏ ఋషుల ఏ పరంపర వల్ల ఆయనకి పుర్రెలో ఈ బుద్ధి పుట్టిందో గానీ...నాలుగు పాయింట్లు పట్టుకున్నారు...ఆరెస్సెస్ ప్రారంభం చిన్న పిల్లలతో చేసారు...
మొత్తం శాఖకి వచ్చిన పది మందీ పన్నెండు పదమూడు ఏళ్ళ పిల్లలే...అందుకే అది నిత్య యవ్వని అయ్యింది...
వందేళ్ళయినా...మరో వందేళ్ళయినా వృద్ధాప్యం రాదు ఈ సంస్థకి...తొంభై ఏళ్ల ముసలాయన కూడా శాఖకి వచ్చి...చిన్న పిల్లోడిలా వచ్చి మట్టిలో ఆటలాడతాడు...అన్నట్టు... రెండో పాయింట్ ఇదే...మట్టి...అరెస్సెస్ దేశమంటే మనుషులే కాదు...దేశమంటే మట్టి అనీ భావిస్తుంది..అశాశ్వతం అయిన మనుషులను కాకుండా భూమిని తల్లిగా భావించింది...అంటే ఈ భూమి ఉన్నంతకాలం... ఏ పేరుతో పిలవబడ్డా ఆరెస్సెస్ ఉంటుందన్న మాట...ఈ భారత భూమిని తల్లిగా...పితృ భూమిగా..పుణ్యభూమిగా...ధర్మ భూమిగా...కర్మభూమిగా...కొలుస్తూ ఉంటుంది...
ఆరెస్సెస్ ప్రారంభం అయిన రెండేళ్ళకి అనుకుంటా...ఒక రోజు గురు పూజ చేద్దాం రమ్మంటే...
పిల్లలంతా ఈ డాక్టర్ గారికి పూజ చేసి...ఎంతో కొంత ఇచ్చుకుంటే ఆనందంగా ఉంటుంది అని ఉత్సాహపడితే...వాళ్ళందరికీ షాక్ ఇస్తూ...శాఖలో కాషాయ ధ్వజం పెట్టి..ఇదే మనకు గురువు అన్నారు...ఇదే పెద్ద "మాస్టర్" స్ట్రోక్... సైక " లాజికల్ " స్ట్రైక్...అశాశ్వతం అయిన మనిషి గురువు కాదు...వ్యక్తి కాదు...తత్వం మన గురువు అన్నాడాయన...
తరతరాల యుగ యుగాల మన సనాతనం చూపిస్తున్న త్యాగమయం అయిన తత్వం...కాషాయ తత్వం మన గురువు అని డిక్లేర్ చేశారు...ఇంకేం ఉంది...వ్యక్తి దోషాలు వ్యవస్థకు అంటని ఒక మహోన్నత విధానం ఆరెస్సెస్ అడాప్ట్ చేసుకున్నట్టయింది...అమరత్వానికి మరో ప్రాతిపదిక ఏర్పడి పోయింది...
ఇంక నాలుగో పాయింట్ మరీ చిత్రం అయినది...ఆరెస్సెస్ కి మెంబర్షిప్...సభ్యత్వ రుసుము గట్రాలు లేవు...సభ్యత్వం శాఖకి వెళ్ళి...ప్రార్థన చేసి..భారత మాతకు జయకారం చేస్తే చాలు...ఆటోమేటిక్ గా వచ్చేస్తుంది...అది కూడా జీవితకాల సభ్యత్వం...ఒకటి పిల్లలు...రెండు మట్టి..మూడు తత్వం ...నాలుగు సభ్యత్వ పద్ధతి...ఈ నాలుగు పాయింట్లు...చతుర్ముఖ బ్రహ్మ గారిలా ఆరెస్సెస్ ముఖాలు అయిపోయాయి...ఈరోజు ఆరెస్సెస్ స్వయంసేవకులు అందరితో బాటే కాషాయ ధ్వజానికి పూజ చేసి...తను మన ధన పూర్వకంగా తమను తాము తత్వానికి సమర్పణ చేసుకుంటారు..
అందుకే ఆరెస్సెస్ లో పదవుల పంచాయితీ ఉండదు...సంఘ్ ను అనుసరించే సంస్థల్లో కూడా ఈ పంచాయితీలు ఉండద్దు మరి...ఒక చిర పురాతన నిత్య నూతన సనాతన తత్వానికి ప్రతినిధిగా...
ప్రస్తుతం వందేళ్లు పూర్తి చేసుకుంది ఈ సంస్థ...మీరూ వెళ్ళండి...నేనూ వెళ్తున్నా తత్వ ఆరాధనకు...
భారత మాతకు జయమగు గాక...!

# పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలిగా లత రెడ్డి గారికి నియామకం

**మహిళా సాధికారతకు అంకితంగా ఉన్న నాయకురాలికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కీలక బాధ్యత**

ఎమ్మిగనూరు, ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలిగా శ్రీమతి లత రెడ్డి గారిని పార్టీ నియమించింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఈ నియామకం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి నేతృత్వంలో, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా లత రెడ్డి గారు మాట్లాడుతూ "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల నాలో ఉన్న ఆత్మీయతను, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతను గుర్తించి నాకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, నియోజకవర్గ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహిళల శక్తీకరణ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తాను" అని పేర్కొన్నారు.

## సోమిరెడ్డి పల్లె సొసైటీ ఛైర్మన్ గా ఎల్లటూరు సాంబశివారెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



సోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గా ఎల్లటూరు సాంబశివారెడ్డిని ప్రభుత్వం నియమించినది. ఎల్లటూరు సాంబశివారెడ్డి బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.
పిఎసిఎస్ ఛైర్మన్ గా ఈ ఎల్లటూరు సాంబశివారెడ్డి నియామకం పట్ల సోమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సేవ చేసేందుకు సొసైటీ ఛైర్మన్ నియామకానికి పూర్తిగా సంపూర్ణంగా సహకరించిన గౌరవ శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారికి, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ఏపీ రవీంద్ర గారికి, మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ప్రతినిత్యం రైతుల మధ్య ఉండి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

రాయచోటి,జూలై,11:(ఉదయం ప్రతినిధి)



రెవిన్యూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్డిఓ మధుసూదన్ రావు మరియు ఎంపీడీవో సురేష్ బాబు ఎమ్మార్వోలతో కలసి పలు రెవెన్యూ సమస్యలపై చర్చించారు గ్రామాలలో నెలకొన్న భూవివాదాలను సామరస్యంగా అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించా.రు ప్రజలు ఇచ్చే రెవెన్యూ సమస్యలు మరియు యువత ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని కోరారు. రెవిన్యూ సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆర్డీవో సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగృహానికి ఆరోగ్య సిబ్బంది (నర్స్) గా పనిచేస్తున్న భద్రావతమ్మ తన అనారోగ్య సమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు. భద్రావతమ్మ సచివాలయంలో నర్సుగా విధులు నిర్వహిస్తోంది అనారోగ్య సమస్యలతో విధులకు హాజరుకాలేకపోతున్నానని రాంప్రసాద్ రెడ్డి సహకారం కోరడంతో వెంటనే స్పందించిన రాంప్రసాద్ రెడ్డి గారు ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులకు తన చరవాణి లో వీడియో కాల్ చేసి బాధితురాల సమస్యను చూపించి, వివరించారు. దయాగుణంతో భద్రవతమ్మ కు వెంటనే ఉన్నత అధికారులు విధి నిర్వహణలో వెసులుబాటు కల్పించాలని సూచించారు. స్పందించిన ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి భద్రావతమ్మ కృతజ్ఞతలు తెలిపారు. అంతకు మునుపు ఉదయమే మంత్రి స్వగ్రామం అయిన బోడి రెడ్డి గారి పల్లెలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రజల నుండి విన్నతులను స్వీకరించి వాటి పరిష్కార మార్గానికి చొరవ చూపారు. అప్పటికప్పుడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. గ్రామాల లోని కనీస వసతులకు సంబంధించిన విషయాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే మంజూరయ్యేలా చేయాలని ప్రారంభించాలని అధికారులను కోరారు. యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు.
ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రజలిచ్చే రెవెన్యూ సమస్యలకు తొందరగా పరిష్కారం చూపాలని అధికారులు ఆదేశించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు. గాలివీడు మండలం, ఎగువ గొట్టివీడు గ్రామంలో నాగమల్లు, రహంతుల్లా, మల్లికార్జున ల ఆహ్వానం మేరకు మంత్రి హోదాలో తొలిసారి గ్రామానికి వెళ్లిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. గజమాలలు, బాణసంచాలు, మంగళ వాయిద్యాలు తో ఘన స్వాగతం పలికిన మండల టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు. తర్వాత గ్రామంలోని ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలకు తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులు డిఇ విజయ్ కుమార్, ఏఈ కృతి, రమణారెడ్డి లు మర్యాదపూర్వకంగా కలసి రాయచోటి మున్సిపాలిటీలో ఉండే సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను చూడాలని సూచించారు. సకాలంలో మున్సిపల్ కార్మికులు నీటి సరాపర, చెత్త సేకరణ లాంటివి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలకు తన కొడుకే సృష్టికర్త అంటూ చంద్రబాబు డబ్బాలు కొట్టుకోవడం మానుకోవాలి...

కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




కడప నగరంలోని వైస్సార్సీపీ జిల్లా కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించినవిలేకరుల సమావేశంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త, కమలాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి , కడప నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు శివ రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తల్లికి వందనం రూపకర్త తన కుమారుడు లోకేష్ అంటూ డబ్బాలు కొట్టుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందంటూ వారు అభివర్ణించారు...
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %ూూూ% అధికారుల అపారమైనటువంటి అనుభవంతో తెలివితేటలతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో పనిచేస్తూ అహర్నిశలు కష్టపడి పథకాల రూపంలో మేధస్సును పెడుతుంటే ఆ క్రెడిట్ అంతటినీ తన కుమారుడు లోకేషే అంటూ ఆయన చెప్పుకోవడం చూస్తుంటే ఈ ముఖ్యమంత్రి గారు సూర్యచంద్రాజులకు సైతం స్వయంప్రకాష్ట శక్తిని నేనే కనిపెట్టి వారిని ప్రకాశించండి అని చెప్పినట్టు అయన ప్రజలను నమ్మించగల మోసకారి...అని
గతంలో ఇలానే బ్యాడ్మింటన్ పీవీ సింధు మెడల్ సాధించినటువంటి నేపథ్యంలో ఆవిడకు బ్యాడ్మింటన్ కోర్సు నేర్చుకోవాలి అని నేటి ముఖ్యమంత్రి గారి ప్రేరేపించాను అంటూ ప్రగల్బాలు పలకడం మనం చూసాము ఇటువంటి మోసగారి గడిచినటువంటి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో ఉన్నటువంటి స్కీములకు కేవలం పేర్లు మాత్రమే మార్చగలిగాడు గానీ ప్రజల మనసుల్లో ఉండే అమ్మ ఒడి అనేటువంటి పేరును ఎప్పటికీ చేరిపి వేయలేరు అని ఈ సందర్భంగా మేము తెలియజేస్తా ఉన్నామన్నారు
రాష్ట్రంలో అతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలి అని ముఖ్య ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి అనేకమైనటువంటి పథకాలకు కేవలం పేర్లు మారుస్తూ వాటిని అదే విధంగా అమలు చేస్తున్నందుకు...ఈ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతామన్నారు.
కాబట్టి రానున్నటువంటి ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రజల మనస్సు గెలిచి బలమైనటువంటి మెజారిటీ స్థానాలతో పాటు అత్యధిక అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలను సంపాదించుకుంటుందని వ్యక్తం చేస్తూ ఇకనైనా ఈ ముఖ్యమంత్రి ఈ మోసకారి మాటలను మానుకోవాలని తెలియజేస్తున్నామని వారు తెలిపారు.




# రష్యా నుంచి చమురు దిగుమతులు

### ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ:రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు.
రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.



# డైవర్షన్ పాలిటిక్స్ వద్దంటూ సైటైర్లు!

తెలంగాణ: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం కాదు, తామే పోలీస్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని, మహిళలకు నెలకు రూ. 2,500 ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి, అసమర్థ ముఖ్యమంత్రి అనే బిరుదు ఇచ్చామని కవిత విమర్శించారు.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పదే పదే అసెంబ్లీకి రావాలంటూ సీఎం రంకెలు వేస్తున్నారని, ముందు మహిళలకు ఇస్తానన్న హామీల గురించి మాట్లాడాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం కాదు.. తామే మీ పోలీస్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామంటూ సెటైరికల్‌గా మాట్లాడారు. డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడటం మానుకొని మహిళలకు ఎందుకు తులం బంగారం ఇస్తలేరో చెప్పాలంటూ ప్రశ్నించారు.

తెలంగాణ జాగృతిలో కొత్తగూడెం సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీరన్న చేరిక సందర్భంగా కవిత మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని మహిళలకు ఇస్తానన్న నెలకు రూ. 2,500ను ఎందుకు ఇవ్వడం లేదో చర్చ చేద్దామన్నారు. తులం బంగారం ఎందుకు ఇస్తలేరో.. పింఛన్లు ఎందుకు పెంచడం లేదో చర్చిద్దామన్నారు. మీ మోసాలను ప్రజలు గమనిస్తూనే ఉంటారని గుర్తుంచుకోవాలని ఆమె చెప్పారు.

తెలంగాణ జాగృతిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతపరుస్తామని, సీఐటీయూ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వీరన్న, ఆయన అనుచరుల చేరికపై కవిత హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనడం లేదని, రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందో అందరం చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ రైతు రుణమాఫీ కాలేదని.. చర్చకు రమ్మంటే సీఎం పారిపోయాడంటూ ఎద్దేవా చేశారు.

సింగరేణిని రేవంత్ రెడ్డి అస్సలు పట్టించుకోవడం లేదని, కనీసం ఉద్యోగాలు కూడా రావడం లేదంటూ కవిత విమర్శించారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి, అసమర్థ ముఖ్యమంత్రి అనే బిరుదు ఇచ్చామన్నారు. కొత్తగూడెం అంటేనే పరిశ్రమల జిల్లా అని.. స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని పునరుద్ధరణ చేయాలని ఆమె కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ.. భద్రాచలం చుట్టుపక్కలున్న ఐదు గ్రామ పంచాయతీలు ఆందోళనలో ఉన్నాయన్నారు. భద్రాచలం రాముడి భూములు పురుషోత్తపట్నంలో ఉన్నాయని, ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు తుమ్మల చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మల్నాడు కిచెన్ డ్రగ్స్ కేసు..

హైదరాబాద్: మల్నాడు కిచెన్ డ్రగ్స్ కేసు ప్రకంపనలు రేపుతోంది. ఈగల్ టీమ్ దర్యాప్తులో సూర్య అనే వ్యక్తి గోవా నుండి డ్రగ్స్ తెప్పించి, కొరియర్ ద్వారా పబ్‌లు, డాక్టర్లకు సరఫరా చేస్తున్నాడని తేలింది. ఆడవాళ్ల చెప్పుల్లో డ్రగ్స్ దాచి రవాణా చేసేవాడని తెలిసింది. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారో తెలుసుకోవడానికి ఈగల్ టీమ్ లోతుగా దర్యాప్తు చేస్తోంది. త్వరలోనే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లో సంచలనంగా మారిన మల్నాడు కిచెన్ డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ దర్యాప్తు ముమ్మరం చేసింది. అసలు ఈ మల్నాడు కిచెన్‌కు డ్రగ్స్ ఎలా చేరాయి? అక్కడ నుంచి ఎక్కడెక్కడికి డెలివరీ అయ్యాయి? ఇందులో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయి అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. పలువురి డాక్టర్లకు కూడా మల్నాడు కిచెన్ నుంచి డ్రగ్స్ వెళ్లినట్లు ఈగల్ బృందం గుర్తించింది.

గోవాలో నైజీరియా దేశస్థుడు నిక్ నుంచి కొకైన్, ఎండీఎంఏను మల్నాడు కిచెన్ యజమాని సూర్య డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఈగల్ టీమ్ విచరణలో బయటపడింది. గోవా నుంచి కొరియర్ల ద్వారా డ్రగ్స్ మల్నాడు కిచెన్‌ను వచ్చేవని.. అక్కడ నుంచి పబ్‌లు, ప్రముఖులకు అవి సప్లయ్ అయినట్లు ప్రత్యేక బృందం గుర్తించింది. మల్నాడు కిచెన్ యజమాని సూర్య అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ నడుపుతున్నట్లు ఈ విచారణలో వెల్లడయింది. మల్నాడు కిచెన్ నుంచి ఆర్డర్ల వారీగా డ్రగ్స్‌ను సప్లయ్ చేసినట్లు ఈగల్ టీమ్ ఆధారాలు కూడా సేకరించింది. రెస్టారెంట్లతో పాటు హైదరాబాద్‌లో ఉన్న 20 పబ్బులకు ఇప్పటి వరకు డ్రగ్స్ సప్లయ్ అయ్యాయని, అలాగే పలువురు ప్రముఖులకు డోర్ డెలివరీ చేసినట్లుగా కూడా గుర్తించారు. ఈ ప్రముఖుల్లో హైదరాబాద్‌లోని కొందరు డాక్టర్లు కూడా ఉన్నట్లు ఈగల్ గుర్తించింది.

డ్రగ్స్ కోసం హాస్పిటల్ ట్రీట్మెంట్ పేరుతో రూ. 1.8 లక్షల నగదు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. శ్రీ మారుతి కొరియర్ పేరుతో డ్రగ్స్ ప్యాకెట్లు సరఫరా అయ్యాయని.. ఆడవాళ్ల చెప్పుల హీల్స్ నుంచి కొకైన్, ఎక్స్‌టసీ పిల్స్, ఓజీ కుష్ ఆయిల్‌ను ఈగల్ టీమ్ స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్‌లోని 15 మంది డాక్టర్లకూ కొరియర్ల ద్వారా సూర్య ఈ డ్రగ్స్ అందజేశాడు. మూడు పబ్‌ల యజమానులతో కలిసి అప్పుడప్పుడు డ్రగ్ పార్టీలు కూడా నిర్వహించినట్లు విచారణలో తేలింది. వచ్చే వారం ముగ్గురు పబ్ యజమానులు తమ ఎదుట హాజరుకావాలంటూ నోటీసులు అందించాలనే ఆలోచనలో ఈగల్ టీమ్ ఉంది.

# రేవంత్‌రెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన కేంద్రమంత్రి



తెలంగాణ: యూరియా కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిసి యూరియా సరఫరా చేయాలని కోరగా, ఆయన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచిస్తూ, ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని రేవంత్ రెడ్డికి నడ్డా సూచించారు. రైతులందరికీ ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

తెలంగాణ రైతాంగానికి సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విజ్ఞప్తిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. రెండు రోజుల కిందట ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. తెలంగాణకు సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జేపీ నడ్డా, తెలంగాణ రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణలో యూరియా ఎరువులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగినంత యూరియా సరఫరా చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. తెలంగాణ రైతుల డిమాండ్‌ను నెరవేర్చేందుకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో జేపీ నడ్డా మాట్లాడుతూ... రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీని గురించి తెలంగాణ ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిపారు. 2023-24 రబీ సీజన్‌తో పోలిస్తే 2024-25లో 21 శాతం యూరియా అమ్మకాలు పెరిగాయని ఆయన వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 12.4 శాతం వినియోగం పెరిగిందని చెప్పారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా చూడాలని నడ్డా సూచించారు.

ప్రత్యామ్నాయ ఎరువులు వినియోగం, సేంద్రీయ వ్యవసాయం ద్వారా రసాయన ఎరువుల వాడకం బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తగ్గించవచ్చని అన్నారు. దీనికోసం పథకం గురించి తెలంగాణ అధికారులకు వివరించారు. ఈ విషయాన్ని కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రంజిత్ కుమార్ మిశ్రా తెలియజేశారు. రాష్ట్రంలోని జిల్లాల మధ్య ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను జేపీ నడ్డా ఆదేశించారు. రైతులందరికీ ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# ఇన్వెస్టిగేషన్ చేయాలి..

తెలంగాణ: బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ వ్యవహారం టాలీవుడ్ లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంలో 29 మంది సినీ సెలబ్రిటీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. అయితే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ బీజేపీ తీరును తప్పుబడుతూ బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ లను కూడా విచారించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్, ఆయన సోదరులు ఎప్పుడూ బెట్టింగ్ యాప్‌లు ప్రమోషన్ చేయలేదా? అంటూ కేఏ పాల్ ఈడీని ప్రశ్నించారు.

టాలీవుడ్‌ని బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ఇప్పుడు కుదిపేస్తోంది. బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్స్ చేశారంటూ 29 మంది సినీ సెలబ్రిటీలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులు నమోదు చేసింది. సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారణ చేపట్టిన ఈడీ సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లను విచారించేందుకు సిద్ధమైంది. అయితే, బీజేపీ తీరును తప్పుబట్టిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ బాలకృష్ణ, పవన్ కళ్యాణ్‌ను కూడా విచారించాలంటూ డిమాండ్ చేశారు.

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో బీజేపీతో సంబంధాలు ఉన్నవారిని విడిచిపెడుతున్నారని కేఏ పాల్ ఆరోపించారు. టీడీపీ, జనసేన నాయకులు బీజేపీ నాయకులు కలిస్తే వారిని వదిలేస్తారా? అంటూ ప్రశ్నించారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఏపీ ఉప ముఖ్యమంత్రి కానీ ఆయన సోదరులు కానీ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేయలేదా? అంటూ ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేఏ పాల్ డిమాండ్ చేశారు. "బాలకృష్ణ అనే ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ, పవన్ కళ్యాణ్ అనే ఉప ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో వాళ్ల బ్రదర్స్ ఎప్పుడూ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేయలేదా? ఇన్వెస్టిగేషన్ చేయండి! ఎవరైనా బీజేపీతో ఉంటే సెలెక్టివ్‌గా వారిని వదిలేస్తారా? బీజేపీతో కలిస్తే ఈడీ రైడ్లు ఉండవు, సీబీఐ రైడ్లు ఉండవు. మీకు పద్మభూషణ్‌లు ఇస్తారు, భారతరత్నలు ఇస్తారు. మిమ్మల్ని చాలా క్లీన్‌గా కాపాడుతారు" అని కేఏ పాల్ అన్నారు.

నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల ఉన్నారు. వారితో పాటు బుల్లితెర నటులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు శ్రీముఖి, నయని పావని, వర్షిణి సౌందరరాజన్, సిరి హన్మంత్, వసంతి కృష్ణన్, శ్యామల, శోభా శెట్టి, అమృతా చౌదరి, నేహా పఠాని, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియా, హర్షసాయి, భయ్యా సన్నీయాదవ్, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ కేసులో ఈడీ దర్యాప్తు చేస్తోంది. యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ వీళ్లందరూ ప్రమోషన్స్ చేశారని.. అందుకోసం భారీగా కమీషన్స్ తీసుకున్నారంటూ కొందరు ఫిర్యాదు చేశారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్..

తెలంగాణ: బోనాల సందడి మొదలైన వేళ మందుబాబులకు షాక్ తగిలింది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా హైదరాబాద్ నగరంలో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. జూలై 13 ఉదయం 6 గంటల నుంచి 15 ఉదయం 6 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. భక్తుల భవిష్యవాణి, లక్షలాదిగా తరలివచ్చే ప్రజల దృష్ట్యా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఒకపక్క బోనాల సందడి మొదలవ్వగా. . మరోవైపు మందుబాబులకు బిగ్ షాక్ తగిలింది. రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండగను అట్టహాసంగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. రాజధాని హైదరాబాద్‌లో బోనాల మోత మోగిపోవాల్సిందే. ఇంతటి వేడుకల్లో పాపం మందుబాబులకు చుక్క లేని పరిస్థితి వచ్చింది. రెండు రోజుల పాటు హైదరాబాద్ నగరంలో మద్యం షాపులు బంద్ చేస్తూ పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది.

సికింద్రబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ సందర్భంగా రెండ్రోజుల పాటు మద్యం షాపులు మూసేయ్యాలంటూ హైదరాబాద్ సీపీ ఆదేశాలు జారీ చేశారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 13వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులు మూసేయ్యాలని సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ సెంట్రల్, ఈస్ట్, నార్త్ జోన్ల పరిధిలోని గాంధీనగర్, చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ, బేగంపేట, గోపాలపురం, తుకారంగేట్, మారేడ్ పల్లి, మహంకాళి, రామ్‌గోపాల్ పేట, మార్కెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని మద్యం షాపులు రెండు రోజుల పాటు మూతపడనున్నాయి.

బోనాల సందర్భంగా ఈ ఆదివారం రోజున సికింద్రాబాద్‌లో పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నారు. నాలుగు రోజుల ముందు నుంచే గస్తీ పెంచిన పోలీసులు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు. ఉజ్జయిన మహంకాళి బోనాల్లో కీలక ఘట్టం అయిన భవిష్య వాణి రోజు మాతంగి స్వర్ణలత పచ్చికుండపై నిల్చొని చెప్పే భవిష్య వాణి నిజమవుతుందని భక్తుల నమ్మకం. ఈ బోనాల వేడుక చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైదరాబాద్‌లో బోనాల పండగను తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చేసుకుంటారు. హైదరాబాద్ నగరంలో నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు చాలా ప్రత్యేకం. అందుకోసమే ఈ రెండు రోజులు బోనాలు జరిగే సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా జూలై 13 నుంచి 15 వరకు మద్యం షాపులను బంద్ చేశారు.

# కల్తీ కల్లు మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలివ్వాలి..



హైదరాబాద్: కల్తీ కల్లు తాగి ఆరుగురు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ ఘటనపై బీజేపీ కూడా స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఎక్సైజ్ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారు, ఇప్పటికే ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను వెంటనే ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. మృతిచెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ. 20 లక్షల నష్ట పరిహారం అందించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందాలని కోరారు.

కల్తీ కల్లు తాగి ఇంత మంది చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కాయకష్టం చేసే కష్ట జీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు.

మరోవైపు కూకట్‌పల్లి కల్తీ కల్లు కేసులో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పలు కల్లు దుకాణాల నుంచి శాంపిల్స్ సేకరించిన అధికారులు వాటిని ల్యాబ్‌కి పంపారు. ల్యాబ్‌లో పరీక్షించగా.. కాంపౌండ్‌లో సేకరించిన కల్లులో కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. కెమికల్స్ కలిపిన కల్లు వల్లే బాధితులు అస్వస్థతకు గురయ్యారని ఎక్సైజ్ అధికారులు ధృవీకరించారు. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురిని ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ఘటనపై స్పందించారు. కల్తీ కల్లు ఘటనలో నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఏడుగురు మొత్తం 44 మందికి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారని ప్రతిపక్షాలు చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం నలుగురే ప్రాణాలు కోల్పోయినట్లు చెబుతోంది. కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ కూడా స్పందించింది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షలు, బాధితులకు రూ. లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్లు స్పష్టంగా తెలుస్తోందని, ఎక్సైజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మక్కైందంటూ ఆయన ఆరోపించారు.

# ఏ క్షణమైనా గేట్లు ఎత్తేయొచ్చు!

తెలంగాణ: భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టుకు దిగువన ఉన్న గ్రామాల ప్రజలను అధికారులు అలర్ట్ చేశారు. జూరాల నుంచి శ్రీశైలానికి, నాగార్జున సాగర్ నుంచి కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుండ టంతో స్నాన ఘట్టాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం పెరిగింది.



తెలంగాణతో పాటు ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. దాంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలను అలర్ట్ చేశారు. గంట గంటలకు వరద ఉధృతి పెరుగుతుండటంతో ఏ క్షణమైనా గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మందపల్లి వద్ద ఉన్న పలికేరు వాగు, కడెం నది తాటిగూడ వద్ద, చిక్ మాన్ వాగు, కుప్టి వాగు వద్ద రెయిన్ ఫాల్ గేజింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నాలుగు స్టేషన్ల వద్ద వరద ఉధృతిని అంచనా వేసి దానికి అనుగుణ ంగా నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. గేజింగ్ స్టేషన్లకు సెన్సార్లను అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు వరద ఉధృతి అంచనా వేస్తారు. గతంలో కడెం ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లు మరమ్మతులు కాగా.. ప్రస్తుతం అన్ని పనులు పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. కడెం ప్రాజెక్టుతో పాటు మిగతా జలాశయాలన్నీ నిండు కుండలా మారాయి. ప్రియదర్శిని జూరాల జలాశయానికి లక్షా 25 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, 14 గేట్లు ఎత్తి దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల సహా సుంకేసుల నుంచి కూడా శ్రీశైలానికి రెండు లక్షల 13 వేల 824 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. అదేవిధంగా నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కూడా అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయం నీటి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 200 టీఎంసీల నీరు ఉంది. పై నుంచి ఎక్కువగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో 590 అడుగులకు గాను 535.7 అడుగులకు ప్రస్తుతం నీళ్లు ఉన్నాయి. భారీగా నీటి ప్రవాహం ఉండటంతో నాగార్జున సాగర్ నుంచి కాల్వలకు నీటిని వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం కూడా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గోదావరి స్నాన ఘట్టాల వద్దకు వెళ్లే భక్తులు ఒడ్డున మాత్రమే స్నానాలు చేయాలని అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద కూడా జలకళ సంతరించుకుంది. మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం పెరగడంతో వచ్చిన నీరు వచ్చినట్లు కిందకు విడుదల చేస్తున్నారు.


# నా కోడి కాళ్లు విరగ్గొట్టారు సార్..

నల్లగొండ: జిల్లాలో గంగమ్మ అనే వృద్ధురాలు తన కోడిని రాకేష్ అనే వ్యక్తి కొట్టాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కోడి కాలు విరగడంతో ఆమె ఆగ్రహంతో ఊగిపోయింది. డబ్బులు వద్దని, రాకేష్‌కు శిక్ష పడాలని పట్టుబట్టింది. పోలీసులు పంచాయితీ పెట్టి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించినా, ఇది వారికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ కోడి పంచాయితీ ఊరిలో హాట్ టాపిక్ అయింది.

మనుషుల కన్నా ఎక్కువగా మూగ జీవుల మీద అభిమానం పెంచుకునే వారు మన సమాజంలో చాలా మంది ఉన్నారు. తమ పెంపుడు జంతువులకు చిన్న సమస్య వచ్చినా దాని యజమాని బాధతో విలవిల్లాడతారు. ఇంకాస్త అపురూపంగా పెంచుకునే జంతువుని ఎవరైనా బాధ పెడితే అస్సలు ఊరుకోరు. తమ పెట్స్‌ని బాధపెట్టేవారికి కొందరు మాటలతో సమాధానం చెబితే కొందరు చేతలతో బదులిస్తారు. ఇప్పుడీ ముచ్చట ఎందుకు చెప్పుకుంటున్నామంటే.. తన కోడిని గాయపరిచాడని ఆరోపిస్తూ ఒక వృద్ధురాలు ఒక వ్యక్తి మీద పోలీసు కేసు నమోదు చేసింది.

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పోలీస్ స్టేషన్‌లో కోడి పంచాయతీ వెలుగు చూసింది. నకిరేకల్ మండలం గొల్లగూడెంలో ఈ వింత సంఘటన జరిగింది. గంగమ్మ అనే వృద్ధురాలు పెంచుకున్న కోడి విషయంలో గొడవ జరిగింది. అది కాస్త చివరకు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. రాకేష్ అనే వ్యక్తి కోడిని కర్రతో కొట్టడంతో దాని కాలు విరిగింది. దీంతో గంగమ్మ నకిరేకల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి.. తన కోడిన గాయపరిచిన రాకేష్ మీద ఫిర్యాదు చేసింది.

గంగమ్మ తన కోడిని ఎంతో ప్రేమగా చూసుకునేది. ఆ కోడి రోజూ ఊరిలో తిరుగుతూ సాయంత్రానికి ఇంటికి వచ్చేది. అయితే రాకేష్ ఇంటి దగ్గర గడ్డివాములో గింజలు తింటున్నందుకు అతడు కోడిని కొట్టాడు. కోడి కాలు విరగడంతో గంగమ్మ బాధతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. రాకేష్ మీద కేసు పెట్టమని ఆమె పోలీసులను కోరింది. నా కోడిని నా కళ్లముందే కొట్టాడు. నాకు డబ్బులు వద్దు... రాకేష్‌కు శిక్ష పడాలి అని గంగమ్మ డిమాండ్ చేసింది. ఆమె మాటలు విని పోలీసులు ఆశ్చర్య పోయారు. గంగమ్మను బుజ్జగించడానికి ప్రయత్నించారు. కానీ ఆమె వినలేదు. చివరికి పోలీసులు గ్రామానికి వచ్చి పంచాయతీ పెట్టి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కోడికి ట్రీట్‌మెంట్ చేయించాలని సూచించి ఆమెను ఇంటికి పంపించారు. ఇది కేవలం కోడి గొడవ కదే అని అనుకున్నారు. కానీ ఇదే వారికి పెద్ద తలనొప్పి తెచ్చిపెట్టింది. దీని గురించి తెలిసి మరికొంత మంది ఇలాంటి కేసులే తీసుకొస్తారు.. అప్పుడేంటి పరిస్థితి అని పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఈ సంఘటన ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. కోడిని కొట్టినందుకు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లిందంటే ఆమెకు ఆ కోటి అంటే ఎంత అభిమానమో అర్థం అవుతుంది అంటున్నారు ఈ విషయం తెలిసిన వాళ్లు.





## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం – ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది.

ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది.






# బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

## రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ–' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.

# కార్తీ కొత్త సినిమా మార్షల్



తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ– అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వెల్ సర్దార్ 2 తో పాటు– మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వెల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷–లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లొకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.




# పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్ ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ–వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు–కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది. తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు– తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ– మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్




మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు– తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు– తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు– సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నట్లు– టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు–డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు–న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ– పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,